గమనిక- గేయంను వినుటకు ప్లే బటన్  ప్రెస్ చేయండి.

# మన జెండా



శాంతి సహనం సత్యరూపమా

శౌర్య కాంతితో వెలిగిన దీపమా

నమామి భారత పతాకమా

స్మరామి త్రివర్ణ కేతనమా

**అర్థాలు:-**

సహనం = ఓర్పు,ఓపిక

సత్యం =  నిజం,యదార్థం

శౌర్య = వీరత్వం,పరాక్రమం

నమామి = నమస్కారం చేయుట

స్మరామి = తలచుకొనుట,గుర్తించుట

త్రివర్ణ = మూడు రంగుల

కేతనం = జెండా,పతాకం

భావం:-ఓ భారత పతాకమా! నువ్వు శాంతి,సహనం,సత్యాల ప్రతిరూపానివి. పరాక్రమ కాంతితో వెలిగే దీపానివి.మూడు రంగులు కలిగిన దానివి.నీకు వందనం.